# ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 19 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 మే 16-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




## ★ యెహోవా మంచివాడు

*(గతసంచిక తరువాయి.....)*

స్వతహాగ మనిషి మంచిగా అందరి దృష్టిలో జీవించుట బహుకష్టమని మనకు తెలుసు. ఒకరికి మంచైతే మరొకరికి చెడ్డ. అందువల్ల దేవుడు మానవులయెడల యేసుక్రీస్తుద్వారా సుళువైన మార్గం ఏర్పాటు చేసారని బైబిలు చెబుతుంది. యేసుక్రీస్తు లోకంలో జీవించినంతకాలం "మంచివాడు" గానున్నట్లు బైబిల్లో చూడగలం. అయితే అప్పట్లోనే ఆయన్ని కొందరు విభేదించినట్లును చూడగలం. అందువల్ల ఆయన చెడ్డవారా? అట్లనరాదు సుమా! లేఖనం ఏమంటుందో చూద్దాం.

**★ వారిలో మంచివారు ముళ్ళచెట్టు వంటివారు.**

చదివారుగా! ఆనాడున్న జనాంగానికి యేసుచేసిన దైవబోధలు అర్థంకాలేదు. వారప్పటికే దైవోద్దేశాలను అపార్థంగా బోధించేసారు. కాబట్టే సత్యసంబంధమైన యేసుక్రీస్తు బోధలు వారికి ముళ్లకంచెల్లా కనబడ్డాయి. అవి వారి అవివేక హృదయాలకు గుచ్చుకున్నాయి. నాడే ఏమిటి నేడూ అంతేకదా. మంచివారి మాటలు చెడుపనులు చెడుబోధలు చేయువారికి ముళ్లచెట్టుల్లానే కన్పడతాయి. కాబట్టే విబేధిస్తుంటారు. మంచి అన్పించుకుంటున్న వారిని చూస్తే సహించక నిందలేస్తూ తమ పబ్బం గడుపుకుంటుంటారు. అందువల్ల మనమైనా క్రైస్తవేతరులైనా ఎదుటివారు చెబుతున్నది మంచా చెడా అని పరీక్షించుకోవాలి. లేనియెడల ఎవర్నైనా విజ్ఞుల్ని సంప్రదించాలి. అయితే క్రైస్తవులకొక లాభముంది. అదే బైబిలు. ఎవరేమి చెప్పినా అవి అలాగున్నవా లేవాయని బైబిల్లోగల దైవోద్దేశాలతో సరి పోల్చుకొనే అవకాశం మనకుంది. అందువలన మంచిచెడులను మనం ఎరుగుట సులువు. అందుకు దేవునికి స్తోత్రము.

లోకంలో మంచిగా కడవరకూ బ్రతుకుతూ తదనంతరం దేవున్ని చేరుటకు క్రీస్తు మార్గమై యున్నారు. ఆయనను గూర్చి ఎవరైనా మంచి కార్యములు చేస్తే ఆయనే వారిని గూర్చి సాక్ష్యమిచ్చును. అందుకు నిదర్శనంగా 'ఈ స్త్రీ నా యెడల మంచికార్యము చేసెను' అని మత్తయి సువార్త లో ప్రభువిచ్చిన సాక్ష్యాన్ని చదువగలం. అలాగే ఆయన తన పనికి పిలువబడిన వారందరినీ సమానంగా చూస్తారు. ముందూ వెనుకా అన్న భేదాలు మనకే గాని దేవునికట్టి భేధా లుండవు. ఎందుకంటే ఆయన 'మంచివాడు'. ఈ విషయమై బైబిల్లో ఉదయంనుండి సాయంకాలం వరకు కూలికి తన తోటలో పనికి కుదుర్చుకున్న కూలీల జీతం విషయంలో అందరికి సమానంగా ఇచ్చినట్లుంది. ఇది కూడా మత్తయి సువార్తలోనే చదువగలం. అక్కడాయన తోట యజమానునితో తన్ను తాను పోల్చుకున్నారు. నేను మంచి వాడనై నందున నీ కడుపు మంటగా ఉన్నదా? అని ప్రశ్నించినట్లునూ చూడగలం. మనం మంచిగా జీవించుటకు యేసుక్రీస్తును అనుసరించుట సుళువైన మార్గమని పైన చెప్పుకొన్నట్లు ఆయున్నెం దరో చెడ్డవారు అనుసరించి లోకస్తులచే మంచివారిగా గుర్తింపబడుతున్నారు. ఇది నేడు లోకాన అనేక ప్రాంతాల్లో సజీవ సాక్ష్యంగా కన్పడుతుంది. మంచివాడైన దేవుని అనుసరిస్తే మంచివారుగా మారుట తథ్యం. దేవుని అనుసరించుట హృదయ పూర్వకమై ఉండాలి అట్టివారికి దేవుడే సహాయకుడై ఈ లోకంలో నడిపింపు, పోషణ, రక్షణ సమస్తం చూసుకుంటారని బైబిల్లో గల దేవుని వాగ్దానాలు బయల్పరుస్తుంటాయి. అవి నమ్మాలి. ఎందుకంటే వాగ్దానము చేసిన యేసు నమ్మదగినవారు.

***★ నేను (యేసు) గొర్రెలకు (మానవులకు) "మంచి" కాపరిని.***

వచ్చే సంచికలో మరో నూతనాంశంతో...



**ఐటికి అద్యుడు రాజీవుడు**

2లో ➤



**రాజశేఖరుని పాలన దేవుని నిర్ణయం?!**

2లో ➤

**శ్రమదినాలా?!**

6లో ➤

**ప్రపంచ ప్రార్థనాదినం**

8లో ➤

**N**orth **E**ast **W**est **S**outh

రెండోసారి దేశప్రధానిగా మన్మోహన్



సౌమ్యుడైన మన్మోహన్‌ని దేశ ప్రజలు ఎన్నుకొని కాంగ్రెస్‌ను బలపర్చారు.



రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖర రెడ్డి

## యేసుని మహిమపరిచిరి



శ్రీమతి జయసుధ



టి. రాజయ్య

ఎలక్షన్ రిజల్ట్స్ ప్రకటించు సమయాన ఉదయంనుండి చర్చిలోనే ఉన్నానని శ్రీమతి జయసుధ, అలాగే గెలిచిన వెంటనే ఆ దేవాధిదేవునికే మహిమ ఈ గెలుపు యేసుక్రీస్తు ప్రభువే ఇచ్చారని టి. రాజయ్య మీడియాకు సంతోషంగా చెప్పి మన ప్రభువైన యేసుక్రీస్తును మహిమ పర్చుట ఎంతైనా అభినందించదగినదేనని క్రైస్తవులెందరో తమ సంతోషాన్ని వ్యక్తపర్చారు.

## నెలకు లక్షా20వేలు ఇస్తామన్నా నమ్మని ఓటర్లు!



తన కలలోకి కూడా రానటువంటి రాయితీలు ప్రజలకు ఇస్తానని వాగ్దానం చేసినా చంద్రబాబుకు ఓటర్లు పట్టం కట్టలేదు. గత ఐదేళ్లలో ప్రతిపక్ష నాయకునిగా సరిగా రానించలేకపోయారన్న అపవాదు ఉండనే ఉంది. ఇప్పుడైతే మునుపటికంటే ఎక్కువ సీట్లే సాధించారు. పొత్తులు ఉండనే ఉన్నాయి. ఈ ఐదేళ్లలోనైనా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే ప్రతిపక్షనాయకుని పాత్ర వహిస్తే ప్రజలు రాబోయే రోజుల్లోనైనా ఆదరిస్తారని పార్టీ కేడర్లో అనేకమంది అభిప్రాయ పడుతున్నారని తెలుస్తోంది. లేకపోతే ప్రతిపక్షంలో మరో నాయకుడైన చిరంజీవి ప్రజల్లో మంచి మార్కులు కొట్టేస్తారని భావిస్తున్నారు. శాసన సభలో ప్రతిపక్షం బలంగా ఉంది. దాన్ని ఎంతవరకూ ఉపయోగించు కుంటారో చూడాల్సిందే. ఎందుకంటే కుటుంబానికి లక్షాఇరవై వేల రూపాయిలు ఇస్తామని వాగ్దానం చేసినా ప్రజలు రాజశేఖర రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించారు. అందువల్ల ప్రభుత్వ పథకాల్లో ప్రజోపయోగమైన వాటిని బలపరుస్తూ ,కాని వాటిని ఖండిస్తూ ప్రజాహృదయాల్లో మరెక్కువ నిలవాలని కోరుకునే వారే తేదేపాలో ఎక్కువ. పార్టీకి అదే మంచిదని చర్చలు జోరుగానే సాగుతున్నాయి.

## చిరంజీవి - విశాఖ జిల్లా



**పిఆర్పీకి పాలించేటన్ని సీట్లురాకున్నా.... పార్టీ గుర్తు పొందే ఓట్ల శాతం సాధించింది!**



గంటా శ్రీనివాసరావు
అనకాపల్లి శాసనసభ్యులు

చిరంజీవితో విశాఖకున్న అనుబంధం చాన్నాళ్లది. ఆయన సినిమా ఆంధ్రా అంతటా ఓమోస్తరుగా నడిచినా విశాఖలో మాత్రం సింగిల్ థియోటర్‌లో వందరోజులు నడచిన దాఖలాలున్నాయి. అలాగే తొలినాళ్లలో పలుమార్లు షూటింగ్‌లు ఇక్కడే చేసేవారు. వాటిలో అధికశాతం విజయవంతమైనవే. అదే ఒరవడి ఆయన స్థాపించిన పిఆర్పీ పట్ల కూడా విశాఖ జిల్లావాసులు కన్పరచారు. ఈ జిల్లాలో చిరుకి అభిమానుల శాతమెక్కువే. ఆ అభిమానం ఓటు బ్యాంకుగా ఈ జిల్లాలో మాత్రమే మారిందని పిఆర్పీకి రాష్ట్రవ్యాప్తంగా దక్కిన సీట్లే చెప్తున్నాయి. అందుకు స్థానిక నాయకుడు, ప్రస్తుత అనకాపల్లి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ఎనలేని కృషి చేశారని అభిమానులు చెప్తున్నారు. ఇదే ఒరవడిని మిగతా జిల్లాల్లో పార్టీ కేడర్ కన్పరచలేకపోయారన్న చర్చలే కార్యకర్తల్లో జరుగుతున్నాయి. అందువల్లే పార్టీకి ఓ రకంగా ఘోరపరాజయమే దక్కిందని చెప్పొచ్చు. పరాజయం మరీ ఇంతదారుణంగా ఉంటుందని చిరు ఊహించుండరు. పార్టీని మున్ముందు బలోపేతం చేస్తానంటున్నారు చిరంజీవి. చూడాలి మరి! అన్ని ఒడుదుడుకులను దాటుకుంటూ పార్టీనెలా నిలబెడ్తారో!!

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

## ఓ జ్ఞాపకం!

# ఐటికి ఆద్యుడు రాజీవుడు

❑ 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించిన నేత రాజీవే!

❑ ఇప్పటికి ఆయన మరణించి 18 ఏళ్లు గడిచాయి



ఐటి.... ఈమధ్య కాలంలో దేశాన్నే కాక మన రాష్ట్రాన్ని ఓ ఊపు ఊపింది. ఐదంకెల జీతాలు, వీకెండ్‌లలో విలాసాలు, విదేశీయానాలు వారికి చాలా మామూలు విషయాలు. ఐటి ఉద్యోగుల వెంట బ్యాంకులూ పరుగులెత్తాయి. తర్వాత ఒక్కసారిగా.... కుదేలయింది ఐటి రంగం. కారణం కేవలం ప్రపంచవ్యాప్త ఆర్థిక మాంద్యం. మరి ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికాలో అనేక కంపెనీలు, బ్యాంకులు దివాళాతీసాయి. ఇవన్నీ ఇప్పటి పరిణామాలు. ప్రపంచవ్యాప్తంగా మనవాళ్ళు నేడు ఘనమైన స్థితిలో ఉన్నారంటే దానిక్కారణం రాజీవ్ నాడు వేసిన ప్రణాళికకే! దేశం అన్ని విధాలా ముందుకెళ్లాలంటే యువతకు ఐటి అత్యావసరమని గ్రహించిన మేధావి రాజీవ్ .ఆమేధాసంపత్తి ఫలాలే నేటి ఈ స్థితంటే కాదనువారెవరు?! ఆలోచించాలి. యవ్వన ప్రాయం! దేశాన్ని మున్ముందుకు నడిపేందుకు ఎన్నో ప్రణాళికలు, వాటితో ప్రజలముందుకు వచ్చిన రాజీవుని గూర్చి దేశంలో మేధావులు సహితం ప్రశంసల జల్లులు కురిపించారు. ఎలక్షన్ ప్రచారం విశాఖలో ముగించుకొని మద్రాసు తిరుగు ప్రయాణమయ్యారు రాజీవ్. ఆదో కాళరాత్రి. దేశ వాసులకు మరువని భయంకర రాత్రి. రాజీవుని ఎల్టీటీఈ రూపాన కబళించిన రాత్రి. మానవ బాంబుతో





రాజీవుని దేహం ఛిధ్రమైన రాత్రి 21 మే 1988. దేశం యావత్తూ శోకసంద్రంలో మునిగింది. దాని ఫలితం... యవ్వనం ప్రాయంలో... భారతావనికి కోడలుగా వచ్చిన కొన్నాళ్లకే భర్తయైన రాజీవుని శాశ్వతంగా పోగొట్టుకొన్నారు సోనియా. ఆమెను ఓదార్చుట ఎవ్వరితరం. దేవుడే ఆమెకాశక్తినిచ్చారు! బాధను దిగమింగుకొని దేశంకోసం అహర్నిశలు శ్రమించి బిడ్డల్ని రత్నాలుగా మలచి జాతికి అందించిన ఆమె ధీరగంభీర జీవన విధానాన్ని గూర్చి ఏవరేం చెప్పినా, ఎంత చెప్పినా తక్కువే!

ఈ సంవత్సరం ఆయన్ని తలంచుటలో ఓ ప్రత్యేకత దాగుంది. మరలా అదే విధంగా ఎలక్షన్లు జరిగాయి. కాంగ్రెస్ సోనియా నాయకత్వాన సంపూర్ణ మెజారిటీ సాధించింది. మిత్రపక్షాలు వైరి పక్షాలు ఆమోదిస్తూ కాంగ్రెస్‌కు తమ సపోర్టు తెలిపాయి. అంతకు ముందే.... రాజీవుని కడతేర్చుటకు మృత్యుప్రణాళికను రచించిన ఎల్టీటిఈ నేత వేలుపిళ్లై ప్రభాకరన్, అతని కుటుంబసభ్యులు అందరూ హతమయ్యారు. సింహళ దేశస్తులు ఉగ్రవాదులను అంతమొందించి తమ సత్తాను చాటారు. దశాబ్దాలుగా ముప్పుతిప్పలు పెట్టిన కరడుకట్టిన తీవ్రవాది ప్రభాకరన్‌ను, అతని కుటుంబం యావత్తును అంతమొందిచారు. రాజీవుని మరణదినమైన మే 21కి ముందే..... అదీ ఎలక్షన్ల తర్వాత కాంగ్రెస్ ప్రమణాస్వీకారానికి ముందే.... జరుగుట యాదృశ్చికమా? కాకతాళీయమా?



ఓ మానవతామూర్తి

నేలకొరుగుటకు క్షణాలు పట్టాయి. కరడుకట్టిన తీవ్రవాది అంత మొగుటకు దశాబ్దాలు పట్టాయి. ఏదేమైనా.. కత్తిపట్టుకున్నవాడు కత్తితోనే అంతమౌతాడన్న మన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన జీవంగల మాట ప్రభాకరన్ యెడలను నెరవేరింది. అవునుమరి! ఆ మాట పలికింది సాక్షాత్తూ దేవుని కుమారుడు. మనకు శకపురుషుడు. ఆయన మాటలు పవిత్రములు. ఆయన వాక్యమే సత్యము.

## కావలెను

ఇంటిపనికి/ వంటపనికి ఆడమనిషి (45 సం॥), మరియు 20 సం॥ల బాలిక ఆరోగ్యవంతురాలు, గుణవంతురాలు కావలెను.

పాస్టర్/సంఘపెద్ద సిఫారసు అవసరం.

డా॥ బొచ్చ మనోహర కుమార్

(అనకాపల్లి) గారిని సంప్రదించగోరుచున్నాము.

ఫోన్ : 08924224992, 9885220879, 9441579822

Advt

సవరణ : మునుపటి సంచికలో బాలికకు 20సం॥ బదులు 12సం॥లని పొరపాటున వచ్చింది, అందుకు చింతిస్తున్నాం. గమనించగలరు.

"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!?
అయితే మాకు వెంటనే తెలియజేయండి

మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు సహకరించండి

చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.

### క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంధమైన బైబిల్లోవి

# రాజశేఖరుని పాలన దేవుని నిర్ణయం?!

**★ సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దాని ననుగ్రహింప నిచ్ఛయించునో వానికి అనుగ్రహించుననియు నీవు తెలిసికొనువరకు....**

ప్రభువునందు ప్రియులకు! సర్వోన్నతుడైన దేవుడే మానవుల రాజ్యానికి అధికారి. మానవుల రాజ్యానికి అధికారులుగా ఆయన ఇచ్ఛ ప్రకారం ఎవరినైనా ఆయనే నిర్ణయించి అనుగ్రహిస్తారన్నదే లేఖన భావం. కాబట్టి ఆయనిష్టప్రకారం ఏర్పరచబడే ప్రభుత్వము... తద్వారా ఏర్పడే పాలకులు, అధికారులను గూర్చి మనం మంచిగా ఆలోచిస్తూ ప్రార్థించాలి. ఎందుకంటే మనపై పాలకుల్ని నిర్ణయించే దేవుడు **'మంచివాడు'**.

మునుపటి సంచికలో హెడ్‌లైన్‌గా వచ్చినది యథాతదంగా పైన ఇవ్వబడింది. దానిని దేవుడు నెరవేర్చారని భావిస్తూ ... నూతన ప్రభుత్వం మంచి పరిపాలన అందించేట్లు ప్రార్థించాల్సిన అవసరం అందరికి ఉందని భావిస్తూ.... -ఎడిటర్



ఆంధ్రా అంతటా గల క్రైస్తవుల్లో సుమారు 98 శాతం వారు కాంగ్రెస్ కొరకు ప్రార్థించారనుట నిర్వివాదాంశం. క్రైస్తవుల సంఖ్యను గూర్చి లోగడ ఎడిటోరియల్ శీర్షికలో కొంత చర్చించాను. కనబడేశాతం అనగా ప్రభుత్వపరంగా నమోదైన శాతాన్నే ఎవరైనా బయల్పరచగలరు. కానీ నమోదుకాని వారి శాతాన్ని అంచనా వేయుట బహుకష్టం. ఈ విషయంలో కొంత స్పష్టత క్రిస్మస్ పండగ నాడు ఇళ్లపై కట్టిన స్టార్ల సంఖ్యే చెబుతుంది. ఇక తమ ఇళ్లపై స్టార్లు కట్టని క్రైస్తవ డినామినేషన్లవారూ అత్యధికంగానే ఉన్నారు. అంత మంది క్రైస్తవులు కూడి దేవుని ప్రార్థిస్తుండగా వారి మొర ఆయన తప్పక వింటారు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వరం క్రైస్తవులకు పెద్దగా చేసిందేమీలేదు. ఆయన అల్లుడు బ్రదర్ అనిల్‌కుమార్ ఆంధ్రా అంతటా పాస్టర్లతో మీటింగులేర్పరచి వారిని అన్ని విధాలా ఆదుకుంటారనని వాగ్దానమైతే చేసారు గాని ఇంకా అమలు జరిగినట్లేమీ కన్పడట్లే! అయినా క్రైస్తవులెందుకు కాంగ్రెస్‌ను బలపర్చుంటారు? అని ఆలోచిస్తే... రాజశేఖరరెడ్డి కుటుంబం క్రైస్తవ కుటుంబం కావడం మొదటిది. రెండవదిగా ఆయన శ్రీమతి క్రైస్తవ టివి చానల్లో చెప్పిన సాక్ష్యంతో కూడిన దైవవాక్యం. మూడవదిగా ఆయన అల్లుడు, కుమార్తె ప్రతి జిల్లాలోను క్రైస్తవులను దేవుని వాక్యంతో ఆదరించి మేమున్నామని ఇచ్చిన భరోసానే! ఇక కుమారుడైన వై.యస్. జగన్ క్రైస్తవాగ్రహం చవిచూసిన వెంటనే 'సాక్షి'లో జరిగిన పొరబాటుకు వెంటనే స్పందించి, తన్నుతాను క్రైస్తవునిగా బయల్పరచుకొని క్షమావణ కోరారు. <u>పొరబాటును ఒప్పుకొని సవరించుకొను నైజం దేవునికెంతో ఇష్టమైనదది.</u> అవేకాక ఇంకెన్నో విధాలా రాజశేఖర రెడ్డి కుటుంబం క్రైస్తవులతో పాటు బీదలు, మధ్యతరగతి వారినెందరినో ఆదరించే పధకాలు ప్రవేశపెట్టి ఆమలు పర్చి వారందరి మనస్సులను దోచుకున్నారని ఎక్కువగా విన్పడుతుంది. ఇక ఉన్నత తరగతి వారికీ ఏలోటూ చేయలేదు తన పాలనాకాలంలో. అందరినీ అన్ని విధాలా ఆకర్షించారు. ముస్లిం సోదరులతో కాంగ్రెస్‌కున్న బంధం వీడదీయరానిదని పాతబస్తీ వాసులెవర్నడిగినా చెప్పకనే చెబుతారు. ఈ విషయం స్పష్టంగానే కన్పడుతుంది గమనిస్తే! మునుపటి క్రైస్తవనాడులో వ్రాసినట్లు దేవుడు 'మంచివాడు' కాబట్టే ఉన్నంతలో... తన బిడ్డలమైన మనందర్ని పాలించేందుకు కావలసిన ప్రజ్ఞ పాటవాలు గలవారినే మనపై పాలకులుగా నిర్ణయిస్తారన్నదే మన విశ్వాసం. లేఖనాలు బయల్పరుస్తున్నవి అదే. కాబట్టి దైవ నిర్ణయాన్ని గౌరవించాలి. వారందరి కొరకు ప్రతిసమయంలో ప్రార్థించాలి.


<u>దేవుడు రాజశేఖరుని యెడల చేసిన కార్యాలు</u> : తెలంగాణ తలనొప్పి లేకుండా(?) చేసారు! సీనియర్ తెలంగాణా స్వపక్షీయుల బెడద ఇకలేదు. పార్టీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ ఓడిపోవుట ఒకింత బాధాకరమే?! అలాగని తెలంగాణా వాదం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందనీ చెప్పలేం. తెలంగాణా వాదాన్ని బలంగా విన్పించిన స్వపక్షీయుడైన మధుయాష్కీ గెలిచారు. పరిపాలనలో కొంత అవరోధంగా ఉన్న స్వపక్షీయులు ఇప్పుడు లేరు. అది ఒకింత ఊరట నిచ్చేదే. ఓ రకంగా చూస్తే పాలనకు ఆటంకాలుగా పరిణమించే సంగతులు లేనట్లే. అంతా ఆయనకు అనుకూలురే! అనుకూలమే కానీ ఈ సారి ప్రతిపక్షం కూడా బలంగా ఉందని గమనించాలి. ఇంతవరకు తన పాలనలో చెప్పినవే గాక చెప్పనివీ చేసారు రాజశేఖరెడ్డి అనుట నిర్వివాదాంశమే. చూడాలి మరి రాబోవు రోజుల్లో దైవ సహకారంతో తన ప్రజలకు మరెన్ని మంచి కార్యాలు చేస్తారో. కొత్త కొత్త ఆలోచనలతో అవసరానికి తగ్గట్లు మనందర్ని సక్రమంగా పాలించాలని మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు నామమున తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులర్పిస్తూ ప్రార్థిద్దాం. అది మన బాధ్యత, నెరవేర్చుదాం. అప్పుడు మన యెడల మంచి కార్యాలు వాటంతటవే జరుగుతాయి. ఎందుకంటే మంచి పాలకులనిస్తూ మనందరి బాగోగులు చూస్తున్న దేవుడు 'మంచివాడు'. ఆ దేవుని సాక్షిగా ప్రమాణం చేసిన వై.యస్. ఆ ప్రమాణాన్ని నిలబెట్టుకొనుటకే పరిపాలనలో ఆద్యంతాలు శ్రమిస్తారని చెప్పుకుంటుంటారు. అందుకు తగిన శక్తి పొందేట్లు ఆయన కొరకు ప్రార్థిద్దాం!

★ కొండెగాని నాలుక కోపదృష్టి కలిగించును




# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 3 సంచిక : 19 16-31 మే, 2009

★ ★ ★

## శ్రమలు

శ్రమలు.....శ్రమలు....... చచ్చిపోతున్నామండీ అంటుంటారు. నిజమే, శ్రములొస్తే అలా అన్పించుట సహజాతి సహజం. లోకంలో శ్రమలు లేనిదెవ్వరికి, రానిదెవ్వరికి, శ్రమల్లోనున్నప్పుడు ఇతరులు సహాయానికైనా మరింకదేనికైనా తమ దగ్గరకొస్తే అత్యంత విసుగును ప్రదర్శిస్తుంటారనేకులు. ఆ విసుగు ఎదుటివారికి ఒకింత బాధను కల్గించవచ్చు. శ్రమలకు విసుగుచెందుట పరిష్కారం కాదు. జీవితాన్ని గూర్చి ఘోరమైన నిర్ధయాన్ని తీసుకొని అంతమొందించుకొనుట అంతకన్నాకాదు. నేడు లోకంలో ఉన్నత స్థితిలో కన్పిస్తున్న అనేకులు శ్రమలగుండా వెళ్లినవారే, అలాగే శ్రమలను తమకున్న స్థితిని బట్టి అనుకూలంగా మలచుకొని జయకేతనాన్ని ఎగురవేసిన వారెందరో ఈ లోకంలో కన్పడతారు. అయితే శ్రమలన్నవి ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటాయి. కొందరు స్వయంకృతాపరాధం వలన శ్రమలకు లోనైతే మరికొందరు అనేకుల బాగుకోసం శ్రమలగుండా సంతోషంగా పయనిస్తారు. అందువల్ల శ్రమలు విస్తరించడానికి కారణం గ్రహించుకొని సరిచేసుకొనుటకే అధిక ప్రాధాన్యమివ్వాలి. అంతెందుకు శ్రమలు మనకే ఉన్నవా మనతల్లితండ్రులు ఎన్ని శ్రమలకు లోనవలేదు! ఆలోచించండి. అయినా వారు మనల్ని పెంచలేదా ప్రయోజకుల్ని చేయలేదా. నేడు అనేకులు తీసుకొంటున్న కఠిణ నిర్ణయాలు శ్రమల నాడు వారు తీసుకొనుంటే ఈ రోజు మన జీవితాలు భూమిపై ఉండేవా? అనే ప్రశ్న నేడు శ్రమలను గూర్చి తట్టుకోలేక తమ బ్రతుకుల్ని ఏదేదో చేసుకుంటాం అనుకున్న వారందరూ వేసుకోవాలి. అలా మానవులందరూ ఆలోచిస్తూ శ్రమలందు ఆనందిస్తూ తమ బ్రతుకులను మలచుకొంటే భావిజీవితంలో అద్భుతాలు చేయగలరు. శ్రమల్లో ఆనందమేంటాయనిపిస్తుందా! ఎందుకుండదు? మనకెన్ని శ్రమలున్నను అంతకుమించిన శ్రమలతో జీవిస్తున్న వారు మనకు కన్పడక మానరు. మానవ జీవితాల్లో అదే విచిత్రం. అలాంటి వారికన్నా మనం బెటర్ అన్న ఆలోచనే మనకు ఆదరణ కల్గిస్తుంది. అంతకు మించి ఆనందాన్నిస్తుంది. భావిజీవితంపై ఆశను చిగురింపజేస్తుంది. ఇది సత్యం. మీకెప్పుడైనా శ్రమనిపిస్తే మీ చుట్టూ ఉన్న లోకాన్ని ఓ సారి పరికించి చూడండి. వివేచిస్తూ గ్రహించండి. అపుడే మీకున్న శ్రమల్లోను ఎంతో ఆనందంగా గడపగలరు. మనమలా జీవిస్తే మనల్ని దగ్గరనుండి చూసే కుటుంబీకులు స్నేహితులు అందరూ అదే నిబ్బరాన్ని తమ శ్రమల్లోనూ కనబర్చగలరు.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

లోకోక్తులు : ※ ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఒక కొత్త స్నేహితుడు దొరికినంత సంబరం. దానిని మళ్లీ చదివినప్పుడు చిరకాల మిత్రుడు కలిసిన ఆనందం కలుగుతుంది.

※ ఈ ప్రపంచంలో మంచి ఆలోచన అన్నింటినీ మించిన ప్రయోజనాలందించే కార్యశక్తి.

※ సత్యాన్ని కనుగొనడం కంటే పొరపాటును గుర్తించుటయే తేలిక. పొరపాటును తేలిగ్గా దిద్దుకోవచ్చు కానీ లోలోతుల్లో ఉన్న సత్యాన్ని కనుగొనడమే మహా కష్టం -అబ్దుల్ కలాం.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 49

| బైబిల్ | | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | × | శాస్త్రజ్ఞుల మాట |



సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.


**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

### శుక్రగ్రహాన్ని గూర్చి తెల్సుకుందాం!

(మానవ విజ్ఞానాన్ని బట్టి ఇప్పటివరకు తెల్సుకున్న సంగతుల్లో కొన్ని వివరణలు...)

*మానవ విజ్ఞానం రోజురోజుకూ మారుతుంటుంది. అనగా అభివృద్ధి చెందుతుంటుంది. ఆ అభివృద్ధిలో లోగడ చెప్పినవి తప్పుగా కొన్నిసార్లు తేలుతుంది. కాబట్టి అస్థిరమైన మానవ విజ్ఞానంలో ప్రకటించబడే సంగతులేవైనా ఎప్పటికప్పుడే బేరీజు వేసుకుంటూ సరిచూసుకోవాలి. స్థిరమైన దేవుని జ్ఞానం ఎరిగేందుకు మార్పుచెందని బైబిలు గ్రంథం చదివి గ్రహిస్తే చాలన్న దైవజనులు, బైబిలు పండితులమాట విని ఆచరించుట శ్రేయస్కరం కాదంటారా? ఆలోచించండి!*

ఇప్పటి వరకు మనకు తెలిసిన గ్రహాల్లో కెల్లా వేడిగానున్న గ్రహం శుక్రగ్రహం. సాధారణంగా మనం ఎండాకాలంలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతకే తట్టుకోలేక విలవిల్లాడిపోతుంటాం. మరి శుక్రగ్రహంపై వేడి సుమారు 480 డిగ్రీలట! అందుక్కారణం ఆ గ్రహం చుట్టూ ఉన్న కార్బన్ డై ఆక్సైడ్ పొర కారణమంటారు. ఆ పొర సూర్యుని నుండి వచ్చే వేడిని అలాగే పట్టి ఉంచుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మనకి 24 గం॥లు ఒకరోజు. అదే శుక్రగ్రహానికైతే... 244 భూగ్రహరోజులు శుక్రగ్రహానికో రోజు. శుక్రగ్రహానికి ప్రతిఫలించే లక్షణముండుట వల్ల సూర్యకాంతిని ప్రతిఫలిస్తుంది. అందువల్లే ఆకాశంలో మనకి ప్రకాశవంతంగా శుక్రగ్రహం కన్పిస్తుంటుంది. దీన్ని మనం సూర్యోదయ, అస్తమయ సమయాల్లో చూడొచ్చు. అందుకే దీనికి ఉదయతార, సాయంతారని కూడా పిలుస్తారు. తారంటే నక్షత్రమనీ అర్థమొస్తుంది. ఈ గ్రహంపై పెద్దపెద్ద అగ్ని పర్వతాలు బోలెడున్నాయని చెబుతున్నారు.



మనం శుక్రగ్రహానికి చేరాలంటే... 100-105 కి.మీ. మధ్య వేగంతో ఏదైనా వాహనంలో వెళ్తే అక్కడకు 45 ఏళ్లకు పైనే పడ్తుందట! ఇంగ్లీషులో ఈ గ్రహాన్ని వీనస్ అంటారు. ఇది రోమన్లు కొలిచే ప్రేమదేవత పేరట! గురుత్వాకర్షణ శక్తి ఈ గ్రహానికి భూమికన్నా కాస్త తక్కువ. భూమ్మీద 60 కెజీలున్నవి ఆ గ్రహంపై 54 కేజీలుంటాయి. చిన్న తేడానే. అందుకే భూమిని, శుక్రుని సోదరగ్రహాలని పిలుస్తారు. వాతావరణంలో మాత్రం ఈ రెండూ భిన్నమైనవే. శుక్రుని కక్ష్య మాత్రం మిగతా గ్రహాల్లా కాకుండా సూర్యుని చుట్టూ గుండ్రంగా ఉంటుంది. శుక్రునిపై గల అగ్నిపర్వతాల్లో పెద్దదాన్ని మాట్‌మాన్స్ అంటున్నారు. ఇది 9కి.మీ. ఎత్తుకల్గి, 200కి.మీ. వైశాల్యంలో విస్తరించి ఉందని చెబుతున్నారు. 100 కి.మీ. వైశాల్యంగల అగ్నిపర్వతాలు సుమారు 150 పైనే ఉన్నాయట! అంతకంటే చిన్నవి సుమారు 300 వరకూ ఉన్నాయని అంచనా. శుక్రగ్రహ ఉపరితలం రాళ్లతో నిండిపోయి ఉండుటకు ఈ అగ్నిపర్వతాలు పేలడమే ఓ కారణంగా చెప్తున్నారు. సూర్యునికి శుక్రునికి మధ్య గల దూరం 10,82,00,000 కి.మీ. అనీ చెబుతున్నారు. శుక్రగ్రహం సూర్యునికి దగ్గరగా గల గ్రహాల్లో రెండోస్థానంలో ఉంది. ప్రియులారా! గ్రహ, నక్షత్ర సముదాయాలను గూర్చి శాస్త్రవేత్తలు ప్రతీ రోజు ఏదో ఒక క్రొత్త సంగతి కనిపెడ్తూనే ఉంటున్నారు. అవి తెల్సుకుంటున్న మనకెంతో ఆశ్చర్యం కలుగుతుంది. వాటిని అంత స్థిరంగా ప్రణాళిక ప్రకారం నడిపే దేవుడెంత ఆశ్చర్యకరుడో కదా అని నాకన్పిస్తుంది. మీకు అలాగే అన్పిస్తుందని నా నమ్మిక. దీన్ని మనందరం కూడి ప్రకటింప బద్ధులం. తద్వారానే దేవునికి మహిమ. అట్టి భాగ్యాన్ని మనకిచ్చిన దేవునికి స్తోత్రము. దేవుని కార్యాలను గూర్చి తెలియజేస్తున్న ఈ క్రింది లేఖనం చదివితే ఆశ్చర్యం కలుగక మానదు.

**★ ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్దముపాటిదే కదా.**

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

**క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి**

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

## రాష్ట్రం అగ్నిగుండం!

**రుతుపవనాల జాడే లేదు.**

**విలవిల్లాడుతున్న ప్రజలు**

**ఓ ప్రక్క బెంగాల్‌లో తుఫాన్. దేశకాలమాన పరిస్థితులు సక్రమమైన స్థితిలో ఉండేట్లు ప్రార్థిద్దాం!**

## మీడియాపై దాడులు

పత్రికలపై, ఎలక్ట్రానిక్ మీడియాలపై దాడులు అమానుషం! ప్రజావాణిని వినిపిస్తూ మీడియా అది ఎవరినైనా బాధిస్తే తమ వివరణ ఇవ్వాలే గాని దాడిచేయుట తగదు.పత్రికాస్వాతంత్ర్యాన్ని హరించే ప్రయత్నాలు దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆటంకాలే! పాలకుల తప్పొప్పులు ప్రజలకు చేరవేసేదే మీడియా. మీడియానుభూతంగా చూడరాదని గ్రహించాలి.

లోకోక్తి : సామ్యవాదాన్ని అంగీకరించిన వ్యక్తి లక్ష్యసాధనలో మరణాన్ని కూడా సంతోషంగా స్వీకరిస్తారు -సి.ఎల్. వేపర్

"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!? అయితే వెంటనే మాకు తెలియజేయండి

**మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి**

**చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.**

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన**

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

### ఎదురు చూచుట అనే పాఠశాలలో ప్రారంభికుడు

ప్రార్థనా జీవితంలో కనిపెట్టట అనే బడిలో ముఖ్యమైన పాఠ్యాంశములు, ప్రావీణ్యము పొందుట సులభము కాదు. వేదాంత జ్ఞానము చాలా కొద్దిగా మనకు తోడ్పడుతుంది. అయినా మొదలు పెట్టమని మిమ్ములను ప్రోత్సహించ దలచుచున్నాను. మీకు ఏమి చేయాలో తెలియక పోయిన నేర్చుకోదలిచారని, కనిపెట్టుటయందు ఎదిగి ప్రార్థించే పరిశుద్ధులుగా ఉండదలిచారని, సర్వాధికారి అయిన దేవునికి తెలియజేయండి. ఆయన నీకు శీఘ్రమే సమాధాన మిస్తాడు. ఆయన నీకు తన సన్నిధిలో కనిపెట్టగలిగే అపారమయిన శక్తిని వెంటనే ఇవ్వడు. ఎందుకంటే నీవు దానిని ఉపయోగించలేవు. కనుకనే మెల్లమెల్లగా నేర్పుతుంటాడు. కొన్నిసార్లు ఎంత మెల్లగానంటే అసలు నీవు నేర్చుకొంటున్నావో లేదో అనే అనుమానం వస్తుంది. నిరాశ చెందకు. ఆయన నీ బోధకుడు. నీవు బడిలో ఉన్నావు. ఆయన నిన్ను విడువడు. నేర్చుకొనే అనేకమంది పిల్లలకు, ఆయనే నేర్పించాడు. నీకు నేర్పకుండా ఉంటాడా? ఆయన సన్నిధిలో వేచి ఉండు. ఆయన నీకు నేర్పిస్తాడనే సంపూర్ణ విశ్వాసం కలిగి ఉండు. మెల్లగానైనా సరే ఖచ్చితంగా అభివృద్ధిని ఈ ప్రార్థనా అకాడమీలో సాధిస్తావు. ప్రియ స్నేహితుడా! నీవు నేర్చుకోవాలని నేను నీ గురించి ప్రార్థిస్తున్నాను. దేవుడు నీకు నేర్చుకునే కృపను ఇచ్చి దీవించును గాక!

### ప్రార్థన ఒక ఆత్మీయ కళ : విశ్వాసి యొక్క వ్యక్తిగత అవసరములు

దేవుని చిత్తానుసారమైన, దేవుని మహిమార్థమైన ప్రార్థన ఒక్కటే దేవుతని హృదయాన్ని సంతృప్తి పర్చగలదు. ఇతర ఏ ఉద్దేశమైనా సరే ప్రార్థనను ఆలకించే దేవుడు లక్ష్యపెట్టడు.

ఇప్పుడు ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. దేవుని యొక్క పరిపూర్ణమైన చిత్తములో మన ప్రార్థనకు దేవుడు జవాబివ్వకుండా ఎప్పుడైన తప్పిపోయాడా? మార్పులేని సమాధానం ఒక్కటే అది "కాదు". ప్రార్థనకు జవాబివ్వటానికి ఆయన దృఢ నిశ్చయం చేసుకున్నాడు.

### భూమి మీద పాలించబడే పరలోకం

మత్తయి 18:18 - "భూమి మీద మీరు వేటిని బంధింతురో అవి పరలోకమందును బంధింపబడును. భూమి మీద మీరు వేటిని విప్పుదురో అవి పరలోకమందును విప్పబడును" - ఇది విశాల దృక్పథము కలిగిన దైవిక నిర్ణయము. ఈ లేఖనము మనకు తెలియచేసేదేమిటంటే దేవుని చిత్తానుసారము దేవుని మహిమార్థమై బంధించబడేది బందించబడకుండా ఉండలేదు. అది బంధించబడలేదు అంటే అది అసత్యమవుతుంది. దేవుడు అబద్ధికుడు కాడని ఏ దైవనిర్ణయం ప్రపంచాన్ని శాపిస్తుందో అది నిలబడలేదని అన్పించడం లేదా? ఆ వాక్యాన్నే మళ్ళీ గమనిద్దాము. మనం భూమి మీద దేవనిని విడిపిస్తే పరమందు కూడా అది విడిపించబడుతుందని ఆయన చెప్పెను. భూమి మీద బంధించబడే దేదికూడ పరమందు బందించబడకుండా ఉండేందుకు ఆస్కారం ఉన్నది అను ఆలోచనకు కూడ ఆయన తావివ్వడం లేదు. "మనం బంధించేది బంధించబడుతుంది. విప్పేది విప్పబడుతుంది." పాఠకులందరు స్పష్టంగా గమనించండి - దేన్నయినా అంటే శూన్యాన్ని తప్ప సమస్తాన్ని (శూన్యాన్ని బందించలేము కదా!).

నాకు దేవుని యొక్క దైవిక నిర్ణయాన్ని గురించి ఆశ్చర్యంగా ఉంటుంది. ఆయన సర్వాధికారియై యుండి కూడ పరలోకంలో జరిగే బంధింపు విడుదల భూమి మీద జరిగిన తరువాతే భూమి మీద జరగక పోతే పరలోకంలో జరగవు. సంఘము ఈ దైవిక నిర్ణయాన్ని వ్యర్థం చెయ్యకూడదు. భూమి మీద సంఘం చేసే ఆలస్యమే పరలోకంలో జరిగే ఆలస్యానికి కారణం.

### సంఘానికున్న శక్తి

యేసయ్య ఇంకా ఈ విధంగా చెప్పారు. - "మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చి యైనను భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోకమందున్న నా తండ్రి వలన వారికి దొరుకునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారిమధ్యన ఉందునని చెప్పెను." - (మత్తయి 18:19,20). ఇక్కడ దేవుని నిర్ణయం మరొక కోణంలో చూద్దాము. ఆయన నిర్ణయంలో యేసు నామంలో చేరిన వారందరికీ ఆయన బద్ధుడై యున్నాడు. ఆయన బద్ధుడైయుండుట అనేది ఒక గుంపుగా చేరిన మనుషులకు కాదు. ప్రభువు చేత, ప్రభువు నామంలో, ప్రభువు వలన కలుసుకున్న వారేతప్ప శరీరం ద్వారా మనుష్యాత్మ ద్వారా కలుసుకున్న వారుకాదు. సంఘం అంటే స్వంత ఆలోచనల నిమిత్తమై, సిద్ధాంత ఆచారాల నిమిత్తమై కూడుకున్నది కాక, క్రీస్తును ప్రేమించి పరిశుద్ధాత్మ వలన దేవుని చిత్తమునకై కూడుకున్న సమూహము.



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

(ఇంకావుంది)

## ZION MINISTERIAL INSTITUTE

(Affiliated to Zion Ministerial institute, PO Box 2008, Albuquerque, New Mexico 87103, USA)

Christ's Church, 50-50-36, T.P.T.colony, Visakhapatnam`530013

**Vision :**

**To impart the life transforming truths of the Word of God**

**Accreditation:**

**With the American Accrediting association of Theological Institutions**

| *Courses Offered:* | | కోర్సు వివరములు | |
|---|---|---|---|
| Certificate Course | - 6 months | సర్టిఫికెట్ కోర్స్ | - 6 నెలలు |
| Certificate in Theology | - 1year | సర్టిఫికెట్ ఇన్ థియాలజి | - 1సం॥ |
| Dip.in Theology | - 2years | డిప్లొమా ఇన్ థియాలజి | - 2 సం॥లు |

For Prospectus & Application Contact
Director
**Zion Ministerial Institute (ZMI)**
50-50-36, T.P.T. Colony, Visakhaptanam-530013,
A.P. India, Cell : 9393104959, 9989691558

**మేడే (కార్మిక దినం) నాడు పున: ప్రారంభమైన**

## క్వార్క్ మెమోరియల్ బాపిస్టు చర్చ్

గతసంచికలో కొన్ని వివరాలు హెడ్ లైన్లుగా ఇచ్చాం. అవే కాకుండా మరనేక విషయాలు జూన్ సంచికలో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఎందుకంటే మేమెన్నిసార్లు వెళ్లి కలవడానికి ప్రయత్నించినా సంఘకాపరైన పాస్టర్ జి. ఐజియా దొరుకుట లేదు. ఆయన పనుల్లో బిజీగా ఉన్నారన్న సమాధానమే ఎక్కువగా వస్తుంది. అందువలన సంపూర్ణంగా వివరాలు ఇవ్వలేకపోతున్నాం. పాఠకులు గమనించి సహకరించండి. సంఘకాపరి పాస్టర్ జి.ఐజియాతోనూ, సంఘపెద్దలతోనూ సమస్త విషయాలు చర్చించి సంపూర్ణ వివరాలు ఇస్తాము.

-ఎడిటర్

| మీ కోసం | వధువు / వరుడు వివరాలు పంపి వివాహం కుదిరేంత వరకు ప్రకటించుకొనండి...... **ఉచితంగా** పెండ్లిరోజు/ పుట్టినరోజు/ నిద్రించిన రోజు వివరాలు పంపి ప్రకటించుకొనండి. | మా కానుక |
|---|---|---|
| మన కోసం | అంతకుముందే క్రైస్తవనాడుకు సంవత్సరచందా రూ॥ 200/- పంపండి. చందాలు కట్టుట మీ వంతు! ........ ........మిమ్మునుగూర్చి ప్రచురించుట మా వంతు!! | దీవెనలు |
| మా కోసం | ప్రభువైన యేసుక్రీస్తు మీ కార్యాలను 'సఫలం' చేసిన తర్వాత కృతజ్ఞతాభినందనలు తెలుపుతూ కనీసం ఓ ఉత్తరం వ్రాయుట మరువకండి. క్రైస్తవనాడును గూర్చి మీ అనుదిన కుటుంబ ప్రార్థనలలో గుర్తుచేసుకోవాలని మా అభ్యర్థన. | విస్తరకు |

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టాలి. సెల్ : 9490266640, 9346960601, 9292006116.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**




క్రైస్తవనాడు ఎడిటర్ ఫ్యామిలీ


◄ ఎడమనుండి వరుసగా.... అల్లుడు ఎ. ప్రేమ్‌కుమార్, కుమార్తె శివలక్ష్మి, మనుమడు స్వర్ణరాజ్‌పాల్, వై.కె.రాజు, చిన్న కుమారుడు ధనరాజు, ఎడిటర్ భార్య మంగమ్మ,పెద్ద కుమారుడు లీలా రవిరాజు

వైవాహిక జీవితంలో 25వ సంవత్సరంలోకి అడుగిడిన మాకు ఆశీస్సులు, అభినందనలు తెలిపిన మా స్టాఫ్‌కు, అనేక సహోదరసహోదరీమనులకు, దేవుని జతపనివారలకు, కాపర్లకు, హితులకు, సన్నిహితులకు, మమ్మును ఆదరిస్తూ ప్రోత్సహిస్తున్న మినిస్ట్రీల అధిపతులందరికి మా **కృతజ్ఞతలు**

శిక్షణ పొందండి! శిష్యులనుగా చేయండి!!

## మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**



తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది. పనివారు ఎంత మంది ఉన్నా చేయవలసిన పని ఎంతో మిగిలి ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండుదశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యువతను సేవ, వాక్య తర్ఫీదులో దైవ సేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది. దైవజనులు **శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో** ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో శిక్షణ అందివ్వబడుచున్నది.

**నిర్వహించు కోర్సు:** 1 ) **Diploma in Biblical Studies (D.B.S)**
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) **Bachelor of Theology (B.Th)**
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**ఈ కోర్సుకు అర్హతలు** : రక్షణానుభవము,సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .

**భోజనము, వసతి** : ఉచితం స్త్రీలకు ప్రత్యేక వసతి.

**బోధనా భాష** : తెలుగు

వేద విద్యలో భాగంగా ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.
వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ఏప్రియల్ 20 నుండి మే30 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.**

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.



**ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2009**

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013. 9949590555,(0891) 2793296

విశాఖలో... ప్రతి నెల ఆఖరి శనివారం

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి

**ప్రసంగాలు!**



**కళాభారతి ఆడిటోరియం,**
మద్దిలపాలెం
**సా॥ 6 గం॥ల నుండి**

అందరూ ఆహ్వానితులే...

## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ , లతా హాస్పిటల్ ప్రక్క సందులో, పాత గాజువాక-26.

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9705340622

## FREE BIBLE BOOKS

**WRITE / SMS TODAY**

*S.VIJAYA PRAKASH*
*58-11-18, Sanjeevayya Nagar*
*Rajahmundry-533105.*

Phone: 0883-2463541
Cell : 9346952065

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- సముద్ర ప్రవాహాలు, పవనాలు తమ మార్గంనుంచి అవర్తనం చెందడానికి కారణం భూ భ్రమణం.
- మృతి చెందిన నక్షత్రాలను బ్లాక్‌హోల్స్ అంటారు.
- భూమి సంపూర్ణ వ్యాసం 510,100,500 కి.మీ.
- సూర్యుడు పాలపుంత కేంద్రం నుంచి 32 వేల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాడు.
- సౌరకుటుంబంలో ప్లూటోగ్రహానికి గరిష్ట గ్రహణ పరిభ్రమణ కాలం 248 సంవత్సరములు.
- వినిరస్ నౌక బుధ గ్రహంపై దిగి పరిశోధన చేసింది.
- భూమిని జల గ్రహం అంటారు.
- భూమధ్య రేఖ, కర్కాటక రేఖ, మకర రేఖ ప్రపంచంలో ఆఫ్రికా ఖండం గుండా వెళుతున్నాయి.
- భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం సూర్యుడు.
- హేలీ తోకచుక్క 2062 సంవత్సరంలో తిరిగి భూ సమీపానికి వస్తుంది.
- ఇటీవల ఉల్కాపాతం (2004) స్విఫ్ట్‌టటిల్ అనే తోకచుక్కవల్ల జరిగింది.
- మొదటి అంతరిక్ష యాత్రికుడు డెనిస్‌టిటో.
- అత్యధిక పరిభ్రమణ కాలం కలిగిన గ్రహం ప్లూటో.
- భూకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది టాలమి.

### భారతీయం

- దాల్ సరస్సు జమ్ము కాశ్మీరులో ఉంది.
- భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలు అత్యధికంగా బావులు భూగర్భజలాలు ద్వారా లభిస్తాయి.
- సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ నర్మదా నదిపై నిర్మించారు.
- కలకత్తా రేవు పరిరక్షణకు సంబంధించిన బ్యారేజి ఫరక్కా బ్యారేజి.
- కేంద్ర జలసంఘాన్ని 1945లో స్థాపించారు
- సంకోశ్ బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ భూటన్ దేశంలో ఉంది.
- ప్రపంచంలో అతి పొడవైన బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ హీరాకుడ్ ప్రాజెక్ట్.
- భారతదేశంలో మొట్టమొదటి అణు రియాక్టర్ అప్సర.
- భారతదేశంలోని మొట్టమొదటి అణుశక్తి కేంద్రం మహారాష్ట్రలోని తారాపూర్.
- జనపనార వస్తువుల తయారీలో భారతదేశం మొదటిస్థానంలో ఉంది.
- భారతదేశంలో పంచదార పరిశ్రమలు అత్యధికంగా కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఉంది.
- స్వర్ణచతుర్భుజి పథకం జాతీయరహదారులకు సంబంధించింది.

### జి.కె.

- మనదేశంలో వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ భోపాల్ నగరాల మధ్య నడుస్తుంది.
- మనదేశంలో ఎత్తైన బాక్రానంగల్ ఆనకట్ట సట్లెజ్ నదిపై నిర్మితమైంది.
- ప్రపంచంలో పెద్ద ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం.
- ప్రపంచంలో పెద్దదైన బ్రిటిష్ మ్యూజియమ్ లండన్‌లో ఉంది.
- మనదేశంలో పెద్దదైన ఉలార్ సరస్సు కాశ్మీర్ రాష్ట్రంలో ఉంది.
- ప్రపంచంలో ఎత్తయిన టిటికాకా సరస్సు బిలీవియా దేశంలో ఉంది.
- ప్రపంచంలో పెద్దదైన ఎల్లోస్టోన్ నేషనల్ పార్కు అమెరికా దేశంలో ఉంది.
- అతి పెద్ద సముద్ర జంతువు నీటి తిమింగలం.
- ప్రపంచంలో అతిపొడవైన జంతువు జిరాఫీ.
- అతి పొడవైన పక్షి ఆస్ట్రిచ్.
- సముద్రపక్షులలో పెద్దది అల్బట్రాస్ పక్షి.
- బందర్‌గర్ జాతీయ పార్కు మధ్యప్రదేశ్‌లో ఉంది.
- ఒక రోజులో కురిసిన అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతం అమిని దీవులు (116.8 సెం.మీ).
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి వేగంగా పరిగెత్తే జంతువు చిరుతపులి.
- వైశాల్యపరంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద నగరం లండన్.

కొత్త శీర్షిక

బైబిలుపై అనేకులకున్న ప్రతీ సందేహం పటాపంచలుగావించే.... ధుర్బోధకులకు చెక్ పెట్టే...?!

# “దేవుని జ్ఞానము చెప్పినదేమనగా”

## శ్రమదినాలా?!



***వివరణ :*** ఈ మాట ప్రతియేటా మార్చిలేక ఏప్రిల్ నెలల్లో వింటుంటాం. అనేకమంది బోధకులు తమ ప్రసంగాలోనూ చెబుతుంటారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టరును జరిపే క్రైస్తవుల్లో ‘శ్రమదినాలు’ అన్న మాట తరచుగా విన్పడుతుంటుంది. ఆ దినాలు ఈస్టరుకు ముందు మొదలై ఈస్టరుతో అంతమౌతుంటాయి. అంటే శ్రమదినాలన్నవి అందరికీ తెలిసేట్లు వస్తుంటాయి. తర్వాత అందరికీ తెలిసేట్లే వెళ్లిపోతుంటాయి(ట!). ఇంతకూ ఈ శ్రమదినాలు ఎవరికండీ అని క్రైస్తవేతరులైనా, లేఖనాలు తెలిసిన వారైనా ప్రశ్నిస్తే వీరి దగ్గర జవాబుంటుందా? ఎవరి దగ్గరా ఉండదని ఆలోచనా గ్రహింపు శక్తి ఏ మాత్రమున్న వారికైనా ఇట్టే తెలుస్తుంది. ఒకవేళ అతి తెలివితో.... శ్రమలు క్రీస్తువండి అని చెప్పినా లేక క్రీస్తు ఆనాడు మా కోసం పడిన శ్రమలే మేము నేడు గుర్తుచేసుకొంటూ పాటిస్తున్నామని చెప్పినా ఆ జవాబు తప్పు! తప్పని నేనంటే వీరొప్పుకపోవచ్చు!! అందుకే ఈ ‘దేవుని జ్ఞానం చెప్పిన దేమనగా’ శీర్షిక. మనందరి ‘ఆధ్యాత్మిక’ మేలుల కోసం. శ్రమలను గూర్చి దేవుని జ్ఞానము చెప్పినదేమిటి?

**★ క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యముకాదా అని వారితో చెప్పి.....**

పైలేఖనంలో క్రీస్తు శ్రమపడి ‘ తన మహిమలో” ప్రవేశించాలని గ్రహిస్తున్నాం. ఇది ప్రభువు చెప్పిన మాట. ఎందుకంటే దేవుడే తన క్రీస్తు శ్రమపడునని ప్రవక్తలద్వారా ముందుగా తెలియజేసెను. కాబట్టి లేఖనాలు క్రీస్తులో నెరవేరాయి. ఆయన పుట్టినది మొదలుకొని తన పరిశుద్ధ రక్తం చిందించిన శిలువ మరణం వరకు అనేక శ్రమలను మనకోసం ఓర్చుకున్నారు. తర్వాత ఆయన ‘తనమహిమలో” ప్రవేశించుటకు పునరుత్థానుడయ్యారు. ఇప్పుడు చెప్పండి ప్రియులారా! మనం లోకానికి తెలపాల్సింది ఆయన పునరుత్థానుడైన సంగతి. ఇది స్వతహాగా ఆయనకే సాధ్యం. చరిత్ర సాక్ష్యం. దాన్ని మరచి మనం శ్రమదినాలు ఆచరించుట ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. యేసు సర్వమానవాళికోసం చేసింది చెప్పాలి. అది అందరికీ అర్థమయ్యేట్లు వివరించాలే గాని మనం ఆచరించరాదని గుర్తెరగాలి. ప్రతి సంవత్సరం ఠంచనుగా శ్రమలొచ్చి అంతే ఠంచనుగా శ్రమలు ముగిసిపోవుట ఎవ్వరి జీవితాల్లోనైనా జరుగుతుందా? ఎట్టి పరిస్థితుల్లోను జరగదు. శ్రమలన్నవి ఏరూపాన ఏ విధంగా వస్తాయో మానవ మాత్రులెవరూ చెప్పలేరు. అవెప్పుడొచ్చినా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలి. క్రీస్తుకొరకు మన జీవితాల్లో అనుమతించబడిన ఎట్టి శ్రమనైనా సంతోషంతో ఎదుర్కొమంటుంది బైబిలు. ఆచార ప్రకారం ప్రతి సంవత్సరం ‘శ్రమదినాలు’ పాటించువారు అవి తీరిన తర్వాత మిగతా రోజులన్నీ సంతోష దినాలుగాగడుపుతున్నారా? లేక గడపగలరా? ఆ దినాల్లో వారికెట్టి శ్రమలురావా? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే!!

క్రైస్తవులమైన మనందరికీ జీవితకాలమంతా ఒకేలా సాగదు. సేవలోను జీవనంలోను అనేకసార్లు శ్రమలెదురౌతాయన్నది నిర్వివాదాంశం. తద్వారానే మనం బలపడి ‘దేవునిలో” మరింత ఎదగగలం. ముమ్మందుకు సాగే బలాన్ని పొందగలం.

**★ శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము. (రోమా 5:3)**

పై లేఖనంలో ‘శ్రమలయందును’ అను పదాన్ని బట్టి సంతోషానందాల్లోనే గాక శ్రమలయందును మనం అతిశయపడాలని గ్రహించుటే ప్రాముఖ్యమైన సంగతి. ఎందుకంటే మన ‘నిరీక్షణ’ ఎంతో గొప్పది.

**★ మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది గనుక ఈ ‘నిరీక్షణ’ మనలను సిగ్గుపరచదు.**


మన నిరీక్షణే క్రీస్తునెరుగని వారికి తెలియజేయబడాలి. తద్వారా వారూ క్రీస్తునెరగాలి. క్రీస్తుకొరకు, పరలోకం కొరకు వారూ నిరీక్షించేట్లు మన బోధలుండాలి. తండ్రియైన పరలోకపు దేవుని గూర్చి మరియు ఆయన తన కుమారుని ద్వారా లోకాన్ని తనతో సమాధానపరచుకున్న సంగతులను గూర్చి మనం ఎదుటి వారికి ప్రచురించాలి, ప్రకటించాలి. మరింత తెలుసుకొవాలి అనిపిస్తే లేక ఇంకేదైనా సందేహం మీకు మిగులుంటే మాకు వ్రాయండి! సమాధానాలు అందరూ ఎరిగేట్లు ప్రచురించబడుటకు మీరే కారణమన్న సంగతి మరువకండి!! అందుకు తగ్గ ప్రతిఫలం మీకు మాకు, మనందరకు ఇచ్చే దేవునినే మనం కలిగున్నాం!!! ఏమంటారు? -***వైకెయార్***

## విశాఖలో
# పర్ణశాలల పండుగ



అపో. యనమల ఐజక్

***ఆనందపురం :*** అపో. యనమల ఐజక్ ఆధ్వర్యంలో పర్ణశాలల పండుగలు జరిగాయి. ముఖ్య ప్రసంగీకులుగా సాధు యోహాను విచ్చేసారు. సాయంకాల మీటింగుల్లో చివరిరోజైన శనివారం నాడు అద్భుతమే జరిగిందని చెప్పుకుంటున్నారు కూడిన వారు. అదేదంటే నాటి రాత్రి సుమారు 7 గం॥ల నుండి 10 గం॥ వరకు ఆ పరిసర ప్రాంతాలే కాకుండా విశాఖపట్నంలో కూడా భీకరమైన మెరుపులతో కూడిన గాలివాన పడింది. సభాస్థలిలో పడలేదు. మొదట్లో కొంత భయపడినా... సాధు యోహాను, యనమల ఐజక్ తదితరులు సభికుల్ని ధైర్యపరచారు. ఇది వర్షంతో ఆటంకపరచబడదని భరోసా ఇచ్చారు.వర్షం పడకుండా సభ ఆద్యంతం చక్కగా జరిగింది. పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ దంపతులు నాటి సభలో పాల్గొన్న వారిలో ఉన్నారు . సాధు యోహాను తన ప్రసంగంలో తన పాత జీవితాన్ని గూర్చిచెబుతూ ఒకే అంశాన్ని పదే పదే చెప్పారు. అది సభికులకు కొంత అతిగా అన్పించి విసుగు పుట్టించింది. కమలాకర్ అనే యవ్వనస్థుడు తన జీవితంలో ప్రభువుచేసిన మేలులను గూర్చి సాక్ష్యం చెప్పారు. సభలో మన క్రైస్తవనాడు ఎడిటర్ వై.కె.రాజు కూడా పాల్గొన్నారు. సాక్ష్యం చెప్పిన కమలాకర్ ఎడిటర్ వై.కె.రాజుకు చిన నాటి నుండి తెలుసు. వై.కె.రాజు. క్రితం వారింట్లోనే అద్దెకుండేవారు. అప్పటికి వై.కె.రాజు, కమల్ కుటుంబస్థులు కూడా క్రీస్తు నెరగనివారే. ఇప్పటి వారి కలయిక అనూహ్యంగానే జరిగింది. కమలాకర్ తను వారింట్లో నివాసముండేటప్పుడు చాలా చిన్నవాడని ఇప్పుడెంతో పెద్దవాడయ్యాడని ఎడిటర్ సాక్ష్యమిచ్చారు. తను ‘ప్రభువులో” మాత్రమే బలంగా ఎదిగి మరింతగా సేవకు సహకరించువానిగా మారాలని కమలాకర్‌ను గూర్చి ఎడిటర్ భావించారు. అపో.యనమల ఐజక్ సేవలో బలంగా ఉంటారని ఆయన దగ్గర ఉంటూ సేవలో ఎదుగుటకు కమలాకర్‌కు అవకాశాలెక్కువని అది ఆయనకు ఎంతో మేలని కమాలాకర్‌తో మన ఎడిటర్ వై.కె.రాజు అన్నారు. అపో. యనమల ఐజక్ కుటుంబం యావత్తూ సేవలో బలంగా వాడబడుతున్నవారే! యవ్వనస్థులైన ఆయన ఇద్దరు కుమారులు ఏ మాత్రం భేషజాలకు పోనటువంటివారెనన్న సాక్ష్యం వారి సంఘస్తులు చెబుతుంటారు. రాబోవు దినాల్లో వారంతా ప్రభువు సేవా పరిచర్యలో అనేకులకు సహకరిస్తూ విస్తరింపజేయాలని మనమంతా కూడి ప్రార్థించు అవసరత ఎంతైనా ఉంది.



ముఖ్య ప్రసంగీకులు సాధూ యోహాను






సాక్ష్యం పంచుకున్న కమలాకర్



క్రైస్తవనాడు ఎడిటర్ వై.కె.రాజు



పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ దంపతులు

అపో.యనమల ఐజక్ కుమారులు





“క్రైస్తవనాడు” మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!?

**అయితే వెంటనే మాకు తెలియజేయండి**

**మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి**

**చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.**

**క్రైస్తవనాడు 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక మనందరికి ఆధ్యాత్మిక మేలులు కల్గించు రచనలతో రావాలని ప్రార్థించుడి! -ఎడిటర్**



# అంత్యదిన సంకేతాలు?!

(లోకంలో జరిగిన/జరుగుతున్న యధార్థసంఘటనల వార్తలను బట్టి వ్రాయబడుతున్న శీర్షిక. క్రైస్తవనాడు పాఠకులకు అప్పుడప్పుడు ప్రత్యేకం!)

అంత్యదినాల్లో ప్రపంచమేలాగున ఉంటుందోనన్న విషయాలు బైబిల్లో అనేకం చెప్పబడ్డాయి. ఒకప్పుడు ఈ లోక జలప్రళయంలో మునిగిందని బైబిలునందు వ్రాయబడింది. చరిత్రలో అనేక సంఘటనలు బయల్పర్చబడి దాని రుజువు పరుస్తున్నాయి! అలా చెప్పిన బైబిలే రాబోవు దినాల్లో ఈ లోకం అగ్నిచే నాశనం చేయబడుతుందని చెప్పింది.దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను అని బైబిల్లో చూడగలం. అంతగా ప్రేమించిన దేవుడు లోకాన్ని అగ్నిచే కాల్చి నాశనం చేయాలంటే లోకంపై ఆయనకెంతో కోపం రావాలి. ఎట్టి పరిస్థితులు లోకంలో ఉంటే అగ్నితోకాల్చి నాశనం చేస్తారోనన్నది మనం బైబిలును బట్టి ఆలోచిద్దాం. దేవుడు అలా అగ్నిచే నాశనం చేసిన దాఖలాలు బైబిల్లో గలవా అని పరిశోధిస్తే... ఆదికాండంలో సాదొమగొమొర్రా పట్టణాలు ఆ విధంగా నాశనమైనట్లు కన్పడతాయి. అందుకు తగినకారణం "బాలుర" నుండి వృధ్ధుల వరకు అందరూ లోతు అను మనుష్యుని ఇంటికొచ్చిన వారితో "కూడునట్లు" వారిని బయటకు తీసుకొచ్చి తమకు అప్పగించమనట్లు చదవగలం. "బాలుర" నుండి వృద్ధుల వరకు గల వారి ప్రవర్తనను దేవుడు సహించలేకపోయినట్లు మనం అర్థం చేసుకోవాలి. వారు తమ కోరికలు తీర్చుకొనుటకు లోతును ఎన్నో విధాలా బాధించినట్లు, ఎగతాళిచేసినట్లును ఆ లేఖన భాగాల్లో చూడగలం. కాబట్టే దేవుడు వారి ప్రవర్తనను సహింపక వారిని అగ్ని గంధకములు కురిపించి నశింపజేసినట్లు గ్రహిస్తున్నాం. అందుకు తగ్గ పరిస్థితులు నేడున్నాయో లేవో తెల్సుకొనేందుకు ఈవార్త ఓ చిన్న ఉదాహరణ! చదవండి....

15 సంవత్సరాల బాలిక తల్లైంది! దానిక్కారణం ఓ 14 ఏళ్ల బాలుడు!! జరింది బ్రిటన్‌లో. మొదట్లో బాలిక గర్భవతైనందుకు కారణం ఇంకోబాలుడనుకున్నారు. ఆ బాలుని వయస్సెంతనుకుంటున్నారు.? కేవలం 13 సంవత్సరాలు. తండ్రైన బాలుడ్ని డిఎన్ఎ పరీక్షల ద్వారా నిర్ధారించారట. ఆ బాలిక ప్రవర్తనను బట్టి అనేకమంది బాలలు ఆ బాలిక బిడ్డకు తండ్రులం మేమేనంటూ ముందుకొచ్చారట. వారందరూ డిఎన్ఎ పరీక్షకు కూడా ఒప్పుకోవడం చూస్తుంటే ఏమనాలి?! ఇదంతా ఓ ప్రముఖ దినపత్రికలో ఈ మధ్యే ప్రచురించబడిన వార్త. బాలుర బాలికల పేర్లు ఉద్దేశపూర్వకంగానే మేమే ఇక్కడ వ్రాయలేదు. ఇప్పుడు చెప్పండి ప్రియులారా! బైబిల్లో బాలురు "కూడుటకు" ప్రయత్నించారని వ్రాసియున్నది కొందరు సహింపకపోవచ్చు. కాని అవి దేవుని మాటలు. నిత్య సత్యాలు. అవి దేవుడు మన జాగ్రత్తకోసం, మంచి భవిష్యత్తు కోసం ముందు జాగ్రత్తగా వ్రాయించినవి. అవి చదివి మనం బుద్ధిమంతులం అవాలి. తెలివి పెరిగి తప్పుడు దిద్దుకోవాలన్నదే దైవోద్దేశం. అందుకు విరుద్ధంగా ఉంటే ఆనాడు సాదొమ గొమొర్రా పట్టణాలకు పట్టినగతే పడుతుందనుట నిర్వివాదాంశమని చెబుతున్న బైబిలుపండితుల మాట వినుట శ్రేయస్కరం. బిడ్డల్ని లేఖనాలకు అనుకూలంగా పెంచకపోతే రేపు జరిగేదదే! మనతోబాటే బిడ్డలకు బైబిలు నేర్పుదాం. వారికి బ్రతుకును అదే నేర్పుతుందని గ్రహించుకుందాం.

తగరపు వలసలో పెంతెకోస్తు చర్చి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన

## క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు

*తగరపువలస :* స్థానిక పెంతెకోస్తు సంఘం ఆధ్వర్యంలో సభలు ఘనంగా జరిగాయి. ముందుమాటలుగా పాస్టర్ విజయకుమార్ క్రైస్తవులను హెచ్చరికాపూర్వక వాక్య వివరణలతో హెచ్చరించారు. అనేకులను ఆలోచింపచేసారు. ఈయన విశాఖపట్నం ఆదర్శనగర్‌లో గల పెంతెకోస్తు సంఘకాపరని తెలిపారు. తదనంతరం పాస్టర్ ఎం. మోహనరావు (క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత) ముఖ్యప్రసంగానికి ముందు ప్రార్థనను గురించి వివరించారు. పాస్టర్ ఎం.మోహనరావును గూర్చి స్థానిక పెద్దలు గౌరవప్రదమైన సాక్ష్యమిచ్చారు. ఆయన తగరపువలస ప్రాంతానికి చెందిన వారని చెప్పారు. ఈ ప్రాంతం నుండే డా.కె.ఎ.పాల్‌ను దేవుడు లేపారని గుర్తు చేసుకొన్నారు. పాస్టర్ ఎం.మోహనరావు కూడా అమెరికా, లండన్ దేశాలు సేవాపరిచర్యల నిమిత్తమై పర్యటించారన్నారు. తను స్థాపించిన క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీని దేవుడు దీవించాడని సాక్ష్యమిచ్చారు. సంస్థ తరపున తాను పుట్టిన చోటే విశాలమైన ప్రాంగణంలో ఇంగ్లీషు మీడియం స్కూలు స్థాపించి పరిసర పల్లెల్లోనున్న అనేక మందికి విద్యనేర్పుతున్నానని చెప్పారు. స్కూల్ క్యాంపస్ అంతా క్రమశిక్షణతో ఉంటుందని కొందరు సాక్ష్యమిచ్చారు. అదే క్యాంపస్‌లో చర్చిని కూడా నిర్మించి విద్యాబోధనే కాకుండా పిల్లలకు ఆధ్యాత్మిక చింతనలోనూ బలపరుస్తున్నారని చెబుతున్నారు. పాస్టర్ ఎం.మోహనరావు పరిచయానంతరం ఆయన చెబుతూ దేవుని ప్రార్థించేపుడు మన పెదవులను కాచుకోవాలన్నా అబద్ధమాడే పెదవులు ఉండరాదని హితవు చెప్పారు. మనల్ని తన సేవాపరిచర్యలో విస్తారంగా దేవుడు వాడుకునేటప్పుడు పెదవుల ద్వారా అబద్ధాలు రాకుండేట్లు బహు జాగ్రత్త వహించాలన్నారు. యధార్థహృదయంతో సేవ చేయాలన్నారు. మన పరిచర్యలు కేవలం దేవునికే మహిమతెచ్చేవిగా ఉండాలని గుర్తుచేసారు. దైవికమైన ఆశీర్వాదాలు క్రైస్తవకుటుంబాల్లో విస్తరించాలన్నారు. అందుకు ఉపయోగపడేది అబద్ధమాడని పెదవులతో కూడిన హృదయపూర్వకమైన ప్రార్థనేన్నారు. సేవలో ప్రేమకలిగి ఉండాలని ఉద్ఘాటించారు. అదే మనల్ని మన కుటుంబాల్ని ఆశీర్వాద కారణంగా మార్చుతుందని చెప్పారు. అంతకు ముందు తనను గూర్చి చెప్పిన వారన్నట్లు తనను రెవండనో మరింకేదో అనో పిలవొద్దన్నారు. రెవరెండు దేవుడొక్కడేయని నొక్కి వక్కాణించారు. తనను కేవలం పాస్టర్ ఎం. మోహనరావుగా మాత్రమే పిలిస్తేచాలని వినమ్రంగా సభికులందర్లోను తెలియజేసారు. ఈ విషయంలో ఆయన అనేక మందికి రాబోయేకాలంలో మార్గదర్శులయేట్లున్నారని సభికులు కాపర్లు చర్చించుకొన్నారు. యేసుక్రీస్తు కృపతో ఘనులనిపించుకుంటున్న సేవకులందరూ ఆయనలా ఆలోచిస్తూ సేవకు సహరిస్తే సేవ ఎప్పుడో మరింత విస్తరించేదన్న మాటలే అక్కడ విన్పించాయి. చూడాలి మరి! ఘనులన్పించుకుంటున్న సేవకులు ఎంతవరకూ సేవకు సహకరిస్తూ సేవను ఎంతగా విస్తరింపజేస్తారో! రాబోయే కాలమే దానిని తెలుపుతుంది.



పాస్టర్ **ఎం.మోహనరావు**
క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత






## నేనే సంఘమందుండి దేవుని ఆరాధించాలి?

అనేకమైన పేర్లతో సంఘముకొక సిద్ధాంతాలతో రోజుకో సంఘము పుట్టు కొస్తున్న ఈ దినములలో నూతనముగా యేసు క్రీస్తు వారిని రక్షకునిగా అంగీకరించి, యేసు బోధలను అనుసరించాలని ధృడ నిశ్చయము చేసుకొన్నవారు యే సంఘము లోనికి వెళ్ళాలో తెలియకసతమతమౌతున్న సహోదరులకు ఈ కరపత్రికను వ్రాయుటకు నా హృదయమును ప్రేరేపించి, జ్ఞానమునను గ్రహించిన తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. ఈ కరపత్రిక మీరు దేవుని ఆరాధించుటకు ఏ సంఘములోనికి వెళ్ళాలో తెలియజేయుననే విశ్వాసముతో ప్రార్ధనా పూర్వకముగా వ్రాయుచున్నాను.

పాప ఊబిలో నుండి మనుష్యులను రక్షంచుటకు క్రీస్తు మనుష్యాకారములో ఈలోకములో జన్మించి అనేకమైన అవమానములను భరించి, శ్రమలనుభవించి తుదకు శిలువ పై తన రుధిరము (రక్తము) ను చింధించి సంఘమును స్థాపించెను, ఆయన యందువిశ్వాసముంచి పాపక్షమాపణకొరకు బాప్తిస్మము పొంది రక్షింపబడినవారిని తన సంఘములో చేర్చుకొనును (మార్కు 16:16; అపో॥ కా॥ 2: 38, 47). యేలయనగా ! క్రీస్తు ప్రభువే సంఘమును కట్టెను (మత్తయి 16:18, అపో॥ కా॥ 2 వ. అధ్యాయము). దానిని కొనియున్నాడు (అపో॥ కా॥ 20:28). దానికి పునాది ఆయనే కనుక వేయబడిన పునాది గాక వేరొక పునాది ఎవడును వేయకూడదు (1కొరింధీ3:11). అందుచేతనే బైబిలు గ్రంధములో ముఖ్యముగా నూతన నిబంధనలో వ్రాయబడిన కాలములో సంఘములన్నియు క్రీస్తు సంఘములని మాత్రమే పిలువబడెను (రోమా 16:16).

దేవుని వాక్యము ఆజ్ఞ. ఆజ్ఞాతిక్రమమే పాపము(1యోహాను3:4) క్రీస్తుదేవుడైయున్నాడని బైబిలు ఘోషించుచుండగా మరొక దేవుని నియమించుకొని కొలుచుట ఎంతపాపమో, క్రీస్తు తన సంఘమును కట్టియుండగా వేరొక పేరుతో సంఘమును పిలుచుట అంతే పాపము. మరియు క్రీస్తు తన సంఘమును కట్టియుండగా వేరొక సంఘమును కట్టు అధికారమునిచ్చిన వారెవరు?. అపొస్తలుడైన పౌలు, పేతురు, అపొల్లో మొదలైన భక్తులే తమ పేరు మీద గాని, వేరొక పేరు మీద గాని వేరొక సంఘమును కట్టలేదు. మీలో ఒకడు పౌలు వాడను, అపొల్లో వాడను మరియు కేఫా వాడను అన్నప్పుడు క్రీస్తు విభజింపబడియున్నాడా? అని పౌలు ప్రశ్నించాడు (1కొరింధి 1:10-13). మనలో విబేధములు లేక అందరు క్రీస్తు కట్టిన ఒకే సంఘ సభ్యులుగా పిలువబడవలెనని వారి భావము.

(వచ్చే సంచికలో...)



**క్రీస్తు సంఘము**
**స్టీఫెన్ యం. సుందర్,**
సువార్తికులు

## మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ (యం.సి.టీ)

**విశాఖపట్టణం**

**(సిరంపూర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల)**

**యువతకు వాక్య పరిచర్య పరిజ్ఞానాన్ని అందించి, పరిశుద్ధ బైబిలు గ్రంధమును క్రమ పద్దతిలో బోధించగల సామర్థ్యాన్ని పెంపొందించుటకు బలమైన సేవకులైన నాయకులుగా మరియు సువార్త - సంఘ పరిచర్యలకు పనికొచ్చురీతిలో తర్ఫీదు నొందుటకు పిలువబడిన యువకులు, యువతుల నుండి క్రింది తరగతుల ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము.**

**ENGLISH MEDIUM COURSES OFFERED**

| | | |
|---|---|---|
| ఇంటిగ్రేటెడ్ బి.డి Integrated B.D. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | ఐదు సం॥ల కోర్సు సిరంపూర్ డిగ్రీ (Serampore Degree) |
| బ్యాచులర్ ఆఫ్ థియోలజీ B.Th. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | నాల్గు సంవత్సరాలు, యం.సి.టి. డిగ్రీ (College Degree) |
| సి.టి.హెచ్. / డిప్లొమా C.Th/Diploma | పదవ తరగతి పాసయిన వారికి X Pass | రెండు సంవత్సరాలు. యం.సి.టి. డిగ్రీ (College Degree) |

ప్రత్యేకతలు :

❑ విశాలమైన తరగతి గదులు - సువిశాలమైన ఆవరణం - ఆధునిక వసతులు గల భవంతులు
❑ ఆధ్యాత్మిక పరిణితికి అహర్నిశలు పరిశ్రమించే ఉన్నత విద్యావంతులైన అధ్యాపక బృందం
❑ వేలాది గ్రంధాలతో కూడిన ఆధునిక వసతులు గల గ్రంథాలయం - అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
❑ సాధనతో పాటు అభ్యాసన

అప్లికేషన్ మరియు వివరములకు వెంటనే రూ. 75/- యం.ఒ.చేయండి

డైరెక్టర్ (లేదా) ప్రిన్సిపాల్
మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ
ప్లాట్ నెం. 5-7, కొమ్మాది రోడ్, మధురవాడ
విశాఖపట్నం - 530 041
ఫోన్ : 0981-2739803, 2526342
ఇ-మెయిల్ : mctvizag@sify.com

## సిల్లీన్యూస్

❍ చరిత్రలో నమోదైన తొలి సీరియల్ కిల్లర్ చైనాకు చెందిన లియు పెంగ్లి. చైనా చక్రవర్తి జింగ్‌కు సోదరుడైన లియు కేవలం తన వినోదం కోసం క్రీ.పూ.144 నుంచి క్రీ.పూ. 121 సంవత్సరాల మధ్య 100కు పైగానే హత్యలు చేశాడు.

❍ స్పేస్ సూట్ బరువు 280 పౌండ్లు.

❍ మనం రెండు చేతులూ చాచి నిలబడితే ఆ వెడల్పు సరిగ్గా మన ఎత్తుకు సమానంగా ఉంటుంది.

❍ కొన్ని కొన్ని సార్లు మెలకువగా ఉన్నప్పటికంటే నిద్రపోయేటప్పుడే మన మెదడు ఎక్కువ యాక్టివ్‌గా ఉంటుంది.

❍ ఇంగ్లండ్ మహారాణి క్వీన్ ఎలిజబెత్‌కు ఆవిడ తాతగారైన ఐదో కింగ్ జార్జి పెట్టిన ముద్దుపేరు.... 'లిల్లిబెట్'

❍ భూమి లోపలి పొరల్లో ఉండే కొన్ని వజ్రాల వయసు వందలకోట్ల సంవత్సరాలుంటుంది.

❍ అమెరికన్లు ఏటా 120 కోట్ల పౌండ్ల బంగాళదుంప చిప్స్ తింటారు. అది ఈజిప్టులోని గ్రేట్ పిరమిడ్ బరువుకు పదిరెట్లు ఎక్కువ.

❍ మామూలుగా మన ఇళ్లల్లో కనిపించే ఎర్రచీమ సగటు బరువు 3మి.గ్రా.

❍ టీ తాగే అలవాటున్నవారు తమ జీవితంలో అందుకు వెచ్చించే సమయం దాదాపు 2,493 గంటలు.

❍ ఔటర్‌స్పేస్ ట్రీటీ 1967 ప్రకారం.... ఏ దేశ వ్యోమనౌకలో పుడితే ఆ పిల్ల/పిల్లవాడికి ఆ దేశ పౌరసత్వం లభిస్తుంది.

❍ అపోలో-8.... ప్రపంచ చరిత్రలోనే తొలి మానవసహిత వ్యోమనౌక. 1968లో క్రిస్‌మస్ రోజున భూకక్ష్యలోకి ప్రవేశించింది.

❍ మైఖేల్‌జాక్సన్‌కి ఇష్టమైన జ్యూస్.. ఆరెంజ్.

❍ వైట్‌వైన్ తయారీలో నల్లద్రాక్ష, తెల్లద్రాక్ష రెండురకాలనూ వినియోగిస్తారు. రెడ్‌వైన్ తయారీకి మాత్రం నల్లద్రాక్ష మాత్రమే వాడాలి.

❍ హమ్మింగ్ బర్డ్స్ ఎర్రటి పూలున్న చెట్లపైనే ఎక్కువగా వాలుతాయి.

❍ మనకు 'పరమవీరచక్ర'లా బ్రిటన్‌లో అత్యున్నత సైనిక పురస్కారం... 'ద విక్టోరియన్ క్రాస్'.

RNI APTEL/2006/17980

★ వారు నా ప్రాణమును నేల పడగొట్టుచున్నారు



ప్రపంచ మారుమనస్సు రక్షణ మరియు స్వస్థత కొరకు

# ప్రపంచ ప్రార్థనాదినం

మే 31 క్రీ.శ. 2009

సా॥ 5గం॥ల నుండి... అందరూ ఆహ్వానితులే

ప్రార్థన జరుగు ప్రాంతాలు : ఆర్.కె.బీచ్, గాజువాక, మధురవాడ, పెందుర్తి, ఆరిలోవ,ఎన్.ఎ.డి. జంక్షన్, తగరపువలస

## ఆంధ్రాలో బలపడుతున్న 'ప్రపంచ ప్రార్థనాదినం'

విశాఖపట్నంలో గత మూడేళ్లుగా ఓ క్రమంలో అభివృద్ధిపథంలో పయనిస్తుంది 'గ్లోబల్ ప్రేయర్ డే'. పాస్టర్ ఎం.ఎ.పాల్ స్టేట్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రార్థన దినాన్ని రాష్ట్రమంతా విస్తరిస్తున్నారు. విశాఖలోనైతే కిందటేడాది పాస్టర్ ఎం. మోహనరావు (క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత) ముఖ్య భూమిక పోషించి గాజువాక ప్రాంతంలో ఘనంగా జరిపారు. ఈ యేడాది కూడా ఘనంగా జరగాలని కమిటీ భావిస్తోంది. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు. క్రిందటేడాదీ అలాగే నిర్వహించారు. ఇది ఆయా ప్రాంతాల్లో ప్రార్థనలో పాల్గొను వారికెంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రయాణబడలిక కొంత తగ్గుతుంది. క్రైస్తవులు అందరూ పాల్గొనే వీలుంటుంది. ఏ ప్రాంత భారాన్ని ఆ ప్రాంతం వారే భరించే ఏర్పాట్లు చేసారు. అందుకు కొంత సాయం మాత్రం సెంట్రల్‌కమిటీ వారు చేస్తున్నారని భోగట్టా. కమిటీల ఏర్పాటు, తదితర చిన్నచిన్న విషయాల్లో సేవకుల మధ్య బేధాభిప్రాయాలున్ననూ అవేమంత పట్టించుకోదగినవి కావని కొందరు పాస్టర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ నేల 31న జరిగే 'ప్రపంచ ప్రార్థనాదినం' కార్యక్రమం విజయవంతమవాలనే అందరూ ఆసక్తిగా ఉన్నారు.



చర్చిల్లో నాయకులు




కూడిక ముగింపులో గొలుసుకట్టు ప్రార్థనలో నాయకులు



స్టేట్ కో-ఆర్డినేటర్
రెవ. డా. ఎం. ఎ. పాల్

62వ వార్షికోత్సవం జరుపుకున్న డేవిడ్ మెమోరియల్ బాప్టిస్టు సంఘం, నాగులాపల్లి. వివరాలు వచ్చేసంచికల్లో..... సంఘ అధ్యక్షులు డా॥ బొచ్చ మనోహర కుమార్.



"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!? అయితే వెంటనే మాకు తెలియజేయండి

మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి

చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.


ఆశ్చర్యకర సంగతులు! నేడే మీ కాపీని రిజర్వ్ చేసుకోండి ఆధ్యాత్మిక మేలుకై!!

క్రైస్తవనాడు

## 4వ, వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

త్వరలో.....

పాఠకులకు విజ్ఞప్తి :

తండ్రియైన దేవుని ప్రేమతో కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తు కృపలో... మీ అందరి సహకారంతో క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక 4 సంవత్సరంలోకి ప్రవేశిస్తుంది. 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో మీ రచనలు, పరిచర్యల వివరాలు, సాక్ష్యాలు, భవిష్యత్ కార్యక్రమాలు, ఇంకా అనేకరకాల ప్రకటనలు ప్రచురించుకొను అవకాశం మీకుంది. తద్వారా మనం ఒకరికొకరం క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ ప్రభువును మరింత మహిమ పర్చగలం. 4వ, వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో అనేక ఆశ్చర్యకర సంగతులను చూడగలరు. సేవలో పడిపోయినవారు, పడిపోతున్న వారిని బలపర్చే అంశాలుంటాయి. మీ పుస్తకభాండాగారంలో ఈ సంచిక ఓ ప్రత్యేకతను చాటుకొంటుందనుట నేను మీకిస్తున్న భరోసా! మీ వివరాలు ఇప్పుడే పంపండి. పత్రికలో తగు స్థలాన్ని కేటాయించుకోండి. లేదా మాకు ఫోన్ చేసి మీ వివరాలు చెప్పండి చాలు. ఇక మీదే ఆలస్యం.

గమనిక : ప్రత్యేక సంచికను చూసి పాలిభాగస్తులు కాని వారు మేమీ పత్రికలో పాలివారమవలేకపోయామే అని కించిత్ బాధపడుట ఖాయం. అలా బాధపడే అవసరం మీకు రాకుండేట్లు మీ వివరాలు పంపి మీరూ పాలివారవాలని మా కోరిక. అది మాకెంతో సంతోషాన్నిస్తుంది.

3-178, 5వ లైను, ఆదర్శనగర్, విశాఖ-40
ఫోన్ : 9346960601, 9490266640

'మాకొరకు ప్రార్థించుడి'
క్రీస్తునందు మీ సహోదరుడు వై.కనకరాజు





రండి, వినండి ! రక్షణ పొందండి !! రాకడకు సిద్ధపడండి !!!



ప్రభువైన యేసు రమ్ము ప్రకటన 22:20

ఫాదర్ యం. దేవదాసు అయ్యగారికి
దేవుడు బయలుపరచిన బైబిలుమిషను

### మోక్ష మార్గోపదేశ సువార్త స్వస్థత సభలు

2009 జూన్ 4,5 గురు, శుక్రవారములలో ప్రతిరోజు సా॥ 6 గం॥ల నుండి 9గం॥ల వరకు

స్థలము : శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్, పాత జైలురోడ్, మున్సిపల్ ఆఫీసుదగ్గర, విశాఖపట్నం

పరిశుద్ధాత్మా పూర్ణులు, స్వస్థత వరముగల దైవజనులు బోధించుదురు

గమనిక : ప్రతీనెల మొదటి శుక్రవారం దైవజనులు రెవ. వి. సామ్యూల్ రాజుగారిచే రాకడను గూర్చి
వాక్య పరిచర్య, మరియు స్వస్థత ప్రార్థనలు జరుగును
స్థలం : శుభం గార్డెన్ ఫంక్షన్ హాలు నందు సా॥ 6గం॥ల నుండి జరుపబడును.
ఆత్మీయ స్వస్థత, మేలుల కొరకు ప్రార్థన పూర్వకముగా ఏకీభించండి

శ్యామ్ బాబు & ఆర్కెస్ట్రా వారిచే సుమధుర గీతములు వినిపించబడును

వచ్చినవారందరికి "ఆశీర్వాద" భోజనములు సిద్ధపర్చబడును

అందరూ ఆహ్వానితులే

ఇట్లు
ప్రేమతో ఆహ్వానించువారు
రెవ. వి. సామ్యూల్‌రాజు, శ్రీమతి సువర్ణ కుమారి
బైబిలు మిషన్, విశాఖపట్నం
పాస్టర్ సి.హెచ్. సుందర్రావు, వేపగుంట
మరియు బైబిలు మిషను సంఘ పెద్దలు, సభ్యులు, విశాఖ
ఫోన్: 9393111963, 9989591267


★ నేను సమాధిలో పడియున్న హతులలో ఒకనివలె అయితిని

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20